సమాచారం

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

జవహర్‌నగర్: మరమ్మతుల కారణంగా 11కేవీ సాయిబాబా ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వీరన్న తెలిపారు. ఇందులో భాగంగా ఉ 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శాంతినగర్, బృందావన్ కాలనీ, పాతబస్తీ, మార్కెట్ రోడ్డు, మోహన్‌రావునగర్, ఫైర్ కట్ట, సుష్మితనగర్, వెంకటేశ్వర కాలనీ, చంద్రపురి కాలనీ, వీరభద్ర కాలనీ, సిటిజెన్స్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

క్లుప్తంగా...

'పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు'

ఘట్‌కేసర్: సంక్షేమ పథకాల పేరుతో బీఆర్ఎస్ సర్కారు కోట్లు దండుకోవడంతో పాటు ప్రజలను మభ్యపెడుతోందని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో గురువారం ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు చేపట్టిన మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వకుండానే.. ఆపరేషన్లు చేయకుండానే.. రెండో విడతను చేపట్టడం సరికాదన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఏదో మంచి చేస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ సర్కారు అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు ప్రజలకు తెలిస్తే కేసీఆర్ ప్రభుత్వాన్ని పట్టించుకోరని తెలుసుకుని రెండో విడత కంటి వెలుగును ప్రారంభించారని ఆరోపించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులోని శిల్పానగర్ కాలనీలో సుమారు రూ.12 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కమిషనర్ వాణీరెడ్డి, కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, నాయకులు కౌకుట్ల కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఆదం షఫీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



మేడ్చల్: పట్టణంలోని రామలింగేశ్వర ఆలయంలో మంచినీటి సమస్య తీర్చడానికి ఆలయ ఆవరణలో ట్యాంక్ ఏర్పాటు కోసం శివ మాలధారులు గురువారం భూమి పూజ చేశారు. ఆలయంకు వచ్చే భక్తులకు, ఆలయంలో ఉండి శివదీక్షలు చేపడుతున్న మాలధారులు ప్రతీ ఏటా మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో శివస్వాములు దాతల సహకారంతో మంచినీటి ట్యాంక్ నిర్మాణంకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాశీనాథ్, కౌన్సిలర్ కొడే మహేష్, గురుస్వాములు జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సీనియర్ శాస్త్రవేత్త, టీచర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ హనుమాన్‌నాయక్ సంతాప సభను నిర్వహించారు. టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యాన కళాశాలలో ఈ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి డాక్టర్ నీరజప్రభాకర్ మాట్లాడుతూ.. ఉద్యాన విశ్వవిద్యాలయంలో సీనియర్ శాస్త్రవేత్తగా, వివిధ పరిశోధనా స్థానాలలో అధిపతిగా, టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ చైర్మన్‌గా పని చేసిన డాక్టర్ హనుమాన్‌నాయక్ మృతి బాధాకరమన్నారు. రిజిస్ట్రార్ భగవాన్, డీన్ కిరణ్‌కుమార్, డాక్టర్ జె.బీనానాయక్, టి.సురేష్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, పోతురాజు యాదయ్య, కుమార్, చెంచు రామ్మ, రజనీకాంత్ పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణయే లక్ష్యం

- దేశానికే ఆదర్శం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం
- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మేడ్చల్ నియోజకవర్గంలో పండుగలా ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం



బండమాదారంలో శిబిరం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



కొండాపూర్‌లో చైర్ పర్సన్ పావనీయాదవ్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం కంటి పరీక్షలను పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్: శరీరంలో ప్రధాన అవయవం కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, అంధత్వ రహిత తెలంగాణయే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ సర్కారు గురువారం నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని కొండాపూర్ 1వ వార్డులో జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పావనీయాదవ్‌లతో కలిసి మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని కాచవానిసింగారంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి గురువారం కంటి వెలుగును ఆయన ప్రారంభించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు కంటి చూపు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు దేశానికే ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ జంగమ్మ, డీపీఓ రమణామూర్తి, ఎంపీఓ నందకిశోర్, కమిషనర్ వేమనరెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ అంజిరెడ్డి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, హేమలత, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, జంగయ్యయాదవ్, ఉప సర్పంచ్ గీత, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో...

కీసర: ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్‌గూడ ఆర్‌జీకే కాలనీలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా పలువురికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ సరితారెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో...

నాగారం మున్సిపాలిటీ 17వ వార్డులోని సత్యనారాయణ కాలనీలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ వాణీరెడ్డి, వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కీసర, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో...

కీసర మండలంలోని కీసర, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకపు మాధురి, మోర విమలలతో కలిసి జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో...

మేడ్చల్: ప్రజల కంటి చూపు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల్లో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్‌లు దీపిక నర్సింహారెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. 1వ వార్డులోని ముకుంద్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి ప్రారంభించగా... గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సుతారిగూడలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కమిషనర్లు అహ్మద్‌షఫిఉల్లా, రాములు, వైస్ చైర్మన్లు ప్రభాకర్, రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదలకు ఎంతో ఉపయోగకరం కంటి వెలుగు: అదనపు కలెక్టర్ అభిషేక్

మేడ్చల్‌రూరల్: కంటి వెలుగు పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు. మండలంలోని బండమాదారం, రాజబొల్లారం గ్రామాల్లో గురువారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, ఎంపీడీఓ పద్మావతి, జెడ్పీటీసీ శైలజ విజయానందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్ ఎంపీపీ వెంకటేష్, సర్పంచ్‌లు శ్యామల, బాయమ్మ, ఎంపీటీసీలు అనూష శ్రీకాంత్‌రెడ్డి, అంకిత, ఎంపీఓ వినూత్న, ఉపసర్పంచ్ నారాయణగౌడ్, మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సుదర్శన్, గ్రామ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో...

శామీర్‌పేట్: మూడుచింతలపల్లి మండలంలో గురువారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించి పరిశీలించారు. మండల కేంద్రం, కొల్తూరు గ్రామాల్లో శిబిరాలను సందర్శించి నిర్వహణ తీరు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళిగౌడ్, సర్పంచ్‌లు జాం రవి, శిల్ప, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్కారం ప్రైమరీ స్కూల్‌లో...

జవహర్‌నగర్: ప్రతి మనిషికి కళ్లే ప్రధానమని, అటువంటి కళ్లను పరిరక్షించుకోవాలంటే కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ మల్కారం ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పుట్ల శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు డాక్టర్ పద్మావతి, డీఈ బాలమురళి, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచారంలో..

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, కౌన్సిలర్ గొంగళ్ల మహేష్‌లతో కలిసి మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ సురేష్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, బైర హిమ, బాలగోని వెంకటేశ్‌గౌడ్, జెజ్జంకి హరిప్రసాదరావు, సుర్వి రవీందర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందడి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేష్, కోఆప్షన్ సభ్యుడు అక్రం అలీ పాల్గొన్నారు.



దమ్మాయిగూడ జీకే కాలనీలో కంటివెలుగును ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి



నాగారంలో పరీక్షలు చేయించుకున్న వారితో చైర్మన్ చంద్రారెడ్డి



కాచవానిసింగారంలో.. జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



మూడుచింతలపల్లిలో శిబిరంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో...



ఎంపీపీ రజితతో కలిసి రాజబొల్లారంలో...





మేడ్చల్ మున్సిపాలిటీలో పేర్లు నమోదు చేయించుకుంటున్న కంటి రోగులు, పరీక్షలు చేస్తున్న వైద్యులు



మల్కారంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, చిత్రంలో కలెక్టర్ హరీష్

కీసరలో లదాక్ అధికారుల బృందం పర్యటన



కీసర ఎంపీపీ ఆఫీస్‌ను సందర్శించిన లదాక్ బ్లాక్ డెవలప్‌మెంట్ చైర్మన్, ఎన్ఐఆర్‌డీ, బీడీఓలతో కూడిన బృందం

కీసర: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 'నాయకత్వ అభివృద్ధి, గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యం 'అనే అంశాలను పరిశీలించేందుకు జమ్మూ కశ్మీర్‌లోని లదాక్ నుంచి బ్లాక్ డెవలప్‌మెంట్ చైర్మన్, బీడీఓలతో కూడిన బృందం ఎన్ఐఆర్‌డీ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. మొదటగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీడీఓ రమాదేవి, ఎన్ఐఆర్‌డీ అధికారులతో ఆ బృందం వివిధ అంశాలపై చర్చించారు. లదాక్‌లో తమ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పోల్చి చూసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తెలంగాణ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గోధుమకుంట గ్రామంలో పర్యటించి అక్కడ ప్రభుత్వ, పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హరితహారం, నర్సరీ, వైకుంఠధామం, చెత్త సేకరణ కేంద్రం తదితరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీ టీమ్ హెడ్ ప్రొఫెసర్ హేమంత్‌కుమార్, 12 మంది లదాక్‌కు చెందిన బీడీసీ చైర్మన్లు, ఎంపీటీసీలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, పండుగ కవిత, కోఆప్షన్ సభ్యులు బషీర్ అలీ, సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గోధుమకుంటలో అభివృద్ధి పరిశీలిస్తున్న సభ్యులు

కరెంట్ శాఖలో కాసుల కక్కుర్తి!

- ఏ చిన్న పనికైనా చేతులు చాస్తున్న సిబ్బంది
- డబ్బులివ్వని వారి సమస్యలు తీర్చడంలో అలసత్వం
- ప్రజలకు ప్రాణ సంకటంగా విద్యుత్ తీగలు



కంటైనర్ వాహనానికి తగిలేలా విద్యుత్ వైర్లు

మేడ్చల్‌రూరల్: విద్యుత్ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం అడుగులు వేస్తున్న సమయంలో ఆ శాఖలోని కింది స్థాయి సిబ్బంది తీరు విద్యుత్ శాఖకు మచ్చ తెస్తోంది. పట్టణాలు, గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు కరెంట్ కష్టాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన ఆ శాఖ ప్రజలకు పవర్ పరేషాన్ తెచ్చిపెడుతోంది. ప్రజలకు కరెంట్ సమస్యలు లేకుండా పరిష్కరించాల్సిన సిబ్బంది ఏ చిన్న సమస్యను తీర్చాలన్నా చేతులు చాచి డబ్బులు అడుగుతుండటంతో వారికి నాయానో..బయానో.. ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. దీంతో వీరి తీరు మారేదెన్నడో అంటూ ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

కొత్త మీటర్లకు డబుల్ రేటు..

మున్సిపాలిటీలతో పాటు గ్రామాల్లో సైతం నూతన గృహ నిర్మాణాలు ఇటీవల ఎక్కువ కావడం, కొత్త విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు గిరాకీ పెరగడం సిబ్బందికి వరంగా మారింది. పెద్ద ఎత్తున నూతన మీటర్లు, అపార్ట్‌మెంట్లలో ప్యానల్ బోర్డుల ఏర్పాటు చేసుకునే వినియోగదారులు పెరగడంతో వారి వద్దకే విద్యుత్ సిబ్బంది (లైన్‌మెన్లు, మీటర్ రీడింగ్ చూసే సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది) వెళ్లి కొత్త మీటర్లు మీ వద్దకే తీసుకువచ్చి పనులు పూర్తి చేసి ఇస్తామని చెబుతూ సుమారు రూ.1800 నుంచి రూ.2500 వరకు ఉండే నూతన విద్యుత్ మీటర్లకు డబుల్ రేటు విధించి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. కొత్త మీటర్‌కు ఇంత డబ్బు ఎందుకని వినియోగదారుడు ప్రశ్నిస్తే.. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఆ పేపర్, ఈ పేపర్ కావాలంటూ కుంటి సాకులు చెబుతుండటంతో వినియోగదారులు ఈ తలనొప్పి తమకెందుకులే అనుకుని విద్యుత్ సిబ్బంది చేతిలో డబ్బులు పెడుతున్నారు. ఇక వినియోగదారుడు నేరుగా కొత్త మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి మీటర్ ఏర్పాటు చేసేందుకు సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. ఇక ఒక్క నెల విద్యుత్ బిల్లు సమయానికి కట్టకుంటే కరెంట్ సప్లై నిలిపి వేసే సిబ్బంది వినియోగదారులకు కరెంట్ సమస్య తలెత్తినప్పుడు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఏ చిన్న కరెంట్ సమస్య వచ్చినా ఎంతో కొంత డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని, లేదంటే పట్టించుకోకుండా బతిమాలించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక కొన్ని గ్రామాల్లో లైన్‌మెన్లు పనిభారం ఎక్కువ ఉందని అసిస్టెంట్లను ఏర్పాటు చేసుకుని వారితో పనులు చేయిస్తుండటంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ప్రమాదమని తెలిసినా.. పట్టింపులేనట్లుగా...

మండలంలోని పూడూర్ గ్రామంలో ఓ వ్యక్తి తన పొలంలో నుంచి 33/11 కేవీ విద్యుత్ తీగలు తొలగించుకునేందుకు విద్యుత్ శాఖకు అర్జీ పెట్టుకుని అందుకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించడంతో విద్యుత్ అధికారులు అర్జీదారుడి స్థలంలో నుంచి కరెంట్ తీగల తొలగింపు పనులు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామంలోని రామభక్త ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో పలువురు రైతుల పొలాల్లో తీగలు ప్రమాదకరంగా కిందకు వచ్చాయి. హైటెన్షన్ వైర్లు ప్రమాదకరంగా కిందకు ఉంటే ప్రాణాపాయం చోటు చేసుకుంటుందని పనులు సాగుతున్న సమయంలోనే గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేయగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన విద్యుత్ అధికారులు ప్రమాదకర స్థితిలోనే విద్యుత్ వైర్లును వదిలేసారు. దీంతో పూడూర్ చెరువుకట్ట మీదుగా శామీర్‌పేట్ వెళ్లే భారీ వాహనదారులు, సమీప పొలాల రైతులు తాము విద్యుత్ షాక్‌కు గురవుతామనే భయంతో కాలం వెల్లదీస్తున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారు'

విద్యుత్ సిబ్బంది డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారు. కొత్త మీటర్ ఏర్పాటుకు రూ.3500 నుంచి 4500 వరకు తీసుకుంటున్నారు. ఏ చిన్న కరెంట్ సమస్యకైనా ఎంతో కొంత ఇస్తేనే పరిష్కరిస్తున్నారు. లేదంటే ఇప్పుడొస్తా.. అప్పుడొస్తా.. అంటూ చెప్పి చాలా సేపటికి వచ్చి పనిచేస్తున్నారు. సమయానికి కరెంట్ బిల్లు కట్టకపోతే సరఫరా నిలిపివేసే వీళ్లు కరెంట్ లేదని ఫోన్ చేస్తే సమాధానం కూడా ఇవ్వరు.

– వినోద్, వినియోగదారుడు, మేడ్చల్

వినియోగదారులు సేవలు నేరుగా పొందాలి

విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. కొత్త మీటర్ పొందే వినియోగదారులు నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. లేదంటే విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలి. తమ సిబ్బందికి అదనపు డబ్బులు ఇవ్వకూడదు. ఎవరైనా తమను ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. పూడూర్ గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ తీగలు సమస్యను పరిష్కరిస్తాం.

– శశిధర్‌రెడ్డి, ఏఈ, ట్రాన్స్‌కో



కేలండర్ ఆవిష్కరణ

ఘట్‌కేసర్: పట్టణంలోని యాదవ సంఘం కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం నూతన సంవత్సర కేలండర్‌ను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీయాదవ్, సంఘం జిల్లా అధ్యక్షుడు కుమార్‌యాదవ్, మండలాధ్యక్షుడు చింతపంటి లింగంయాదవ్‌లు హాజరై ఆవిష్కరించారు. జంగయ్యయాదవ్, సంఘం జిల్లా కార్యదర్శి కొమురయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు వీరేందర్‌యాదవ్, చిత్తారి, వెంకటేశ్, శ్రీశైలం, మహేశ్, గణపతి, సాయి, దామోదర్, సత్తయ్య, కిషన్, కుమార్, భరత్, నగేశ్, మల్లేశ్, ఆనంద్, యాదగిరి, ప్రవీణ్, అభిలాశ్ పాల్గొన్నారు.